## వైఎస్ జగన్, కేతిరెడ్డి పెద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పేరం స్వర్ణలత


పెద్దారెడ్డికి పుష్పగుచ్చం అందచేస్తున్న పేరం స్వర్ణలత

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పేరం స్వర్ణలతను వైసిపి అధిష్టానం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆమె వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని శనివారం పేరం స్వర్ణలత తాడిపత్రి వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి తనను వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేసినందుకు తాడిపత్రి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## అరటి రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా నాయకులు

పుట్లూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త


కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న రైతు సంఘం నాయకులు

పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు నాగలింగం కుటుంబాన్ని శనివారం రైతు సంఘం జిల్లా నాయకులు పరామర్శి ంచారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బిహెచ్ రాయుడు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతు ఆత్మహత్య బాధాకరమన్నారు. పంటల సాగుకు బయట తీసుకున్న అప్పుల బాధతో అరటి పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్న రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. చేతికొచ్చిన పంటలు అమ్ముకునే సమయానికి గిట్టుబాటు ధరలు లభించడం లేదని, ఈ క్రమంలోనే అప్పులు భారం మోయలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాలు, వామపక్ష, ప్రతి పక్షపార్టీలు అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, అరటి టన్ను 15 వేలుతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అరటి, మొక్కజొన్న, పత్తి, వరి, కంది పంటలకు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. నాగలింగం కుటుంబం అప్పుల నుండి బయటకు వేయాలని, పిల్లల చదువులకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. పక్కాగృహం మంజూరు చేయాలని, నాగలింగం కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం దత్తత తీసుకుని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ సంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి, నాయకులు ఆర్.కుళ్ళాయప్ప, పుట్లూరు మండల నాయకులు సూరి, పెద్దయ్య, భాస్కరరెడ్డి, కుళ్లాయప్ప, శివారెడ్డి, నాగేంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామికి అభిషేకాలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం అర్చకులు యోగానందశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీలక్ష్మీనరసింహస్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, తదితర పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం


కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహిస్తున్న మైనారిటీ నాయకులు నజీర్

నల్లచెరువు డిసెంబర్:6 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో మండల మైనారిటీ నాయకులు నజీర్ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ. వైద్య విధానాన్ని ప్రైవేటీకరణ చేయడం ద్వారా సంభవించు అనర్థాలను ప్రజలకు సమగ్రంగా వివరించి వారి ఒప్పదముతో సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ ఆదేశాలు మేరకు మండల కన్వీనర్ రవి రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని. వైద్య విద్యను ప్రైవేటీకరణ చెయ్యడం ద్వారా పేదలకు వైద్య విద్య అందరి ద్రాక్ష పండులా మారుతుందని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వైద్య విద్యను సామాన్యులకు సైతం అందుబాటులోకి తెచ్చారని. వైయస్సార్సీపీ అధికారంలోకి వస్తేనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. నల్లచెరువు బూత్ కన్వీనర్ ప్రభాకర్. సూరి. రామ్మోహన్ రెడ్డి. సోమగుట్ట సోమశేఖర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులు

గాండ్లపెంట ప్రభాతవార్త డిసెంబర్ 6

మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి 69వ వర్ధంతి సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జె.సి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి, దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమానత్వంపై అలుపెరుగనిపోరాటం చేశారాన్నారు. ఆయన ఆశయాలు సాధించడమే నిజమైన నివాళి అని ఆయన సిద్ధాంతాలను అమలు చేస్తామన్నారు. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారని, ఆయన దార్శనికత వల్లే దేశంలో ప్రజాస్వామ్యం నిలిచిందని గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఆయన ఆశయాలను నిజం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళితులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, వార్డ్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త



పట్టణంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి తన స్వగృహంలో దర్మాపురం గ్రామానికి చెందిన నాగోతు తేజస్వనికి మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును శనివారం అందచేశారు. తేజస్వని ఇటీవల ప్రమాదానికి గురికావడం జరిగింది. దీంతో ఆమెకు మంజూరైన 15 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చక్కును నాగోతు తేజస్వని భర్త అనీల్‌కు ఎమ్మెల్యే జె.సి అందజేశారు.

## పుట్లూరులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు డి.పెద్దయ్య, నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన మధ్య లేకపోయినా భారత రాజ్యాంగం రూపంలో సజీవంగా ఉన్నారన్నారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ఆయన రచించిన రాజ్యాంగమే ఈరోజు మనల్ని రక్షిస్తోందని, యావత్ జాతీయ స్ఫూర్తిదాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రూపంలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు పెద్దన్న, వెంకటేష్, రాజు, మదుగుపల్లి రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి, దేవరాజు, నారాయణ, వెంకటరాజు, నాగరాజు, నారాయణస్వామి, ఎన్,మల్లి, టి.పవన్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ప్రతి ఒక్కరి జీవితాలకు వెలుగులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ శ్రీనివాసులు

అమడగూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

చదువుతోనే ప్రతి ఒక్కరి జీవితాలకు వెలుగులు ప్రసాదిస్తాయని శ్రీచౌడేశ్వరి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి స్కూల్‌లో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు ఇస్తుందన్నారు. పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రత్యేక చొరవతో ఏపీ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం వల్ల వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్పలితాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొనే సమయంలో సెల్ ఫోన్లను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ రత్నమ్మ ఉత్తన్న,

నల్లచెరువు డిసెంబర్ :6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చెయ్యాలని నవనిర్మాణ సమాజ శ్రేయస్సు ప్రగతి రూపంలో బాటలు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థిక, సామాజిక, అసమానతలు రూపు మాపడానికి భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు బిఆర్.అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ జీవితం, ఆయన బోధనలు, ఆయన నేతృత్వంలో ఇచ్చిన రాజ్యాంగం వీటన్నింటినీ స్మరించుకోవడం మనందరి ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, స్వచ్ఛాంధ్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, బిజెపి నాయకులు గంగాధర్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మాల మహానాడు ఆధ్వర్యంలో..** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఫలాలను సృష్టించారని, నేడు ఎస్సీ, ఎస్టీలు మిగిలిన వర్గాలకు సమానంగా వెళ్తున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పిచ్చిలి రామచంద్ర, రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌బాబు, కదిరి పట్టణ అధ్యక్షులు త్యాగరాజ్, శ్రీనాథ్, రామాంజి, ప్రవీణ్‌కుమార్, మునికుమార్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

తలుపుల,డిసెంబర్06, ప్రభాతవార్త


రికార్డులను పరిశీలిస్తున్న డి.ఎస్.పి శివ నారాయణ

స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాలలో స్టేషన్లో నమోదైన కేసులను పరిశీలించి మర్డర్ కేసులను, దొంగతనం కేసులలోని ముద్దాయిలను పట్టుకుని వారిపై చార్జిషీట్ ఫైల్ చేసి శిక్ష పడేటట్లు దర్యాప్తు చేయాలని ఎస్సై నర్సింహుడుకు తెలియజేశారు. అనంతరం పలు రికార్డ్స్ లను తనిఖీ చేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసింగ్ చేయాలని సూచించారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఐఎఫ్‌టియు నాయకులు

కూడేరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్మికుల చేస్తున్నటువంటి శ్రమకు తగ్గట్టుగా గిట్టుబాటు ధరగా కూలీ ఇవ్వాలని, బిఒసి సెస్ చట్టంతో పాటు 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని,సంక్షేమ పథకాలు నిలుపువేస్తూ గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1214ని రద్దుచేసి పెండింగ్ క్లైమ్‌లో అన్నిటిని విడుదల చేయాలి బిఒసి బోర్డుకు పవన్ కళ్యాణ్ ఇస్తానని ప్రకటించిన విరాళం కోటి రూపాయలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు చెల్లించి, భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యాలు కల్పించి రెన్యువల్, 70 సంవత్సరం వయస్సు వరకు సభ్యత్వాలు నమోదు చేయపట్టాలి. ప్రభుత్వాలు వెంటనే అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని చెప్పి డిమాండ్ చేస్తూ కుడేరు మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తూ గోడపత్రికలను రిలీజ్ చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల సమైక్య జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎర్రిస్వామి, కామ్రేడ్ రాయుడు, కామ్రేడ్ రామకృష్ణ, కామ్రేడ్ శ్రీనివాసులు కామ్రేడ్ సంజప్ప, కామ్రేడ్ నరసింహులు, కామ్రేడ్ ఆంజనేయులు, కామ్రేడ్ పార్థసారథి, కామ్రేడ్ చౌడప్ప తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది

## భారత రాజ్యాంగ నిర్మాతకు విగ్రహం లేకపోవడం బాధాకరం

నంబులపూలకుంట, డిసెంబర్ 6 ప్రభాతవార్త

దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి డా.బిఆర్ అంబేద్కర్ అలాంటి మహనీయుని విగ్రహం మండల కేంద్రంలో లేక పోవడం చాలా బాధాకరమని మండల దళిత సంఘాల నాయకులు, దండోరా నాయకులు, ఇతర సంఘాల నాయకులు, ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో విగ్రహం లేకపోవడంతో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయా పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ కార్యాలయాల్లో చిత్ర పటాలను ఏర్పాటు చేసుకుని వర్ధంతి వేడుకలు నిర్వహిస్తుంటే, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, ఇతర సంఘాల వారు వీధుల్లో అంబేద్కర్ ఫోటోలను పెట్టుకుని నివాళులు అర్పిస్తున్నారు. ఇది వరకే ఎన్నో సార్లు అధికారుల దృష్టికి మండల కేంద్రంలో విగ్రహం లేని విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ వారు ఏ మాత్రం స్పందించడం లేదని ప్రజా సంఘాల నాయకులు వాపోతున్నారు. కావున వెంటనే మండల కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. లేని పక్షంలో ప్రజా సంఘాలు ఒక్కసారిగా ఉద్యమ కార్యచరణ చేపట్టాల్సి ఉంటుందని ఆయా సంఘాల నాయకులు హెచ్చరించారు.

## అనంతపురంలో అంబేద్కర్ 69వ వర్ధంతి

- రాజ్యాంగ పరిరక్షణకై పిలుపునిచ్చిన సాకే నరేష్

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిసిరిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు, న్యాయవాది సాకే నరేష్, ఆర్ఇఫ్ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, గౌరవ అధ్యక్షులు బలికొండ రామకృష్ణ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఇన్నేళ్లు అయినా సరిగ్గా అమలు కాకుండా బడుగు బలహీన వర్గాలు అగ్రవర్ణాల ఆధిపత్యంలో అణచివేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలు ఓటు హక్కును ఆయుధంగా చేసుకుని రాజ్యాంగ హక్కులను సంపాదించుకోవాల్సిన అవసరాన్ని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, భాషా, శ్రీనివాసులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయమునకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే


గ్రామ పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

నల్లచెరువు డిసెంబర్ : 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంతుల చెరువు గ్రామంలో పంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యేకి ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ స్వర్ణలత, రమణారెడ్డి. డి ఎల్ డి ఓ శకుంతల, తాసిల్దార్ రవి నాయక్, ఆర్ ఐ లక్ష్మీదేవి,ఎంఈఓ తిరుపాల్ నాయక్, కన్వీనర్ రాజశేఖర్, ఎంపీడీవో అశోక్ రెడ్డి. ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి ఘనస్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తన చేతులు మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయమునకు పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని బాలేపల్లి తండా పంతులు చెరువుకు రెండు పంచాయతీ బిల్డింగులను మంజూరు అయినాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధిని పరుగులు పెట్టేస్తున్నదన్నారు కూటమి ప్రభుత్వం ప్రజా సంరక్షణతో పాటు అభివృద్ధి పనుల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని. తెలిపారు. సింగల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ. సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపీపీ మాబు సాబ్. సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్. మాజీ వైస్ చైర్మన్ అస్వర్త నాయుడు. నాగభూషణ నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు గుత్త ప్రసాద్ నాయుడు.చెవిటి శ్రీనివాస్ రెడ్డి. మండల బీసీ అధ్యక్షుడు కదిరి సాని దేవేంద్ర గౌడ్. బేకరీ నాగరాజు, నాగిరెడ్డి, లక్ష్మీపతి నాయుడు, నాగిరెడ్డి. కిరణ్ నాయుడు. సతీష్ చౌదరి. ఎద్దుల అంజనప్ప ,నాస్ నరసింహులు ,గిరి నాథ్ రెడ్డి. అంజనేయ దాస్. జక్క లక్ష్మీనారాయణ. దేవలం వేణు.నాగార్జున. లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

నల్లమాడ డిసెంబర్ 6 ప్రభాతవార్త


వర్ధంతి వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

డా. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను కూటమి పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ సమాజంలోని ఆర్థిక, సామాజిక హేటుపోట్లను అధిగమించి రాజ్యాంగ సృష్టికర్త అయ్యారని గుర్తు చేశారు. అంటరానితనం, అశ్రుశ్యతలను సమాజం నుండి వెలివేసి, దళితులను సంపూర్ణ స్వాతంత్రం సాధించి పెట్టిన ఘనుడన్నారు. ఈ కార్యక్రమంలో బట్టి నాగభూషణం నాయుడు, రిటైడ్ ఉపాధ్యాయుడు లక్ష్మన్న, మహేష్, పుట్ల రవీంద్ర, పేపరు రామచంద్ర , సోను,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

అమడగూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమడుగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీగా వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు యనమల గంగలప్ప, ఎంఆర్‌పిఎస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. . అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల మనమందరం సమాజంలో సర్వహక్కులు కలిగి జీవిస్తున్నామన్నారు. దేశ ప్రజలందరూ అంబేద్కర్‌కు రుణపడి ఉండాలన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించి తమ పిల్లల భవిష్యత్తు రూపురేఖలను మార్చుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిహెచ్ ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, పాఠశాల సిబ్బంది, పెనుకొండ ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దన్న, కృష్ణప్ప, అమడుగూరు ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆదినారాయణ, గంగాద్రి, శివ, లక్ష్మినారాయణ, రామకృష్ణ, పాత్రికేయులు వార్త రమణ, సోము, నరసింహులు, రామకృష్ణ, ఉత్తప్ప, సూరి, దొడ్డప్ప, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

తనకల్లు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

తనకల్లు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, దేశాయ్ సంజీవరెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, బిఎస్ కలాం, మండల కమిటీ సభ్యులు నరేంద్రనాథ్, లక్ష్మిరెడ్డి, బిఎస్ నిజాం, పోరెడ్డి హరినాథ్‌రెడ్డి, మండ్లిపల్లి మాధవరెడ్డి, సూర్యనారాయణ, భయ్యారెడ్డి, ప్రకాష్, హరినాథ్, శంకర, ఎంబి నరసింహులు, జింకమూతి చంద్ర, కొర్ల నర్సిరెడ్డి, గొర్ల విశ్వనాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇందుకూరు విశ్వనాథ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, కడపల మాధవరెడ్డి, పూల శంకర, డాక్టర్ ఇమామ్‌సాబ్, సానేవారిపల్లి రమణ, భీమన్న, డీలర్ నరసింహులు, గంగాధర్, శంకర, గోపాల్‌నాయక్, చంద్రనాయక్, విజయ్‌కుమార్, జె రమణ, కిష్టా, తిరుపాల్, శంకర, తదితర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను పర్యవేక్షించిన ఎంపీడీవో

గాండ్లపెంట ప్రభాతవార్త డిసెంబర్ 6

మండలంలోని మలమీద పల్లి సోమేలపల్లి సచివాలయాలను శనివారం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వహించకపోతే అదేవిధంగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి లేదంటే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత

### - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి - ఉరవకొండలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రపంచం గర్వించదగ్గ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యతని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన ఉరవకొండ పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలోగల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ తాను రచించిన రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులను కల్పించారని అందుకే ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగంకు ఒక విశిష్టమైన స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి యం.బసవరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, ఎంబీసీ, కురు కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు జోగి వెంకటేష్, కొడికి గోవిందు, నాయకులు వసంతమ్మ, కమ్మటి రామాంజినేయులు, పి.శర్మస్, చిన్న భీమా, మహేంద్ర, నగేష్, వడ్డే ఆంజినేయులు, కురుబ మహేష్, పచ్చిరవి, డిష్ సురేష్, చిదంబరి, గందోడి మారేష్, జోగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో చిలకం దంపతుల ప్రత్యేక పూజలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త



పెద్దమ్మదేవి ఆలయంలో చండీహోమంలో పాల్గొన్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, ఆయన సతీమణి చిలకం ఛాయాదేవి

మండల పరిదిలోని గొట్లూరు గ్రామంలోని పెద్దమ్మదేవి ఆలయంలో జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో వదుగూరు కుటుంబ సభ్యులు నిర్వహించిన చండీహోమం కార్యక్రమంలో చిలకంమధుసూదన్రెడ్డి, ఆయనసతీమణి ఛాయాదేవిలు అమ్మవారికి ప్రత్యేకపూజలుచేశారు. అనంతరం చండీహోమంలో పాల్గొన్నారు. అదేవిధంగా మహంకాళి అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేశారు.

## వైభవంగా ఆంజనేయస్వామికి హారతి ఉత్సవాలు

అమరాపురం డిసెంబర్ 6 ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి దృశ్యం



హారతి ఉత్సవాలు దృశ్యం

మండల పరిధిలోని ఆలదపల్లి మరియు కళారాజనపల్లి గ్రామ సమీపంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం నందు హనుమజ్జయంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి విగ్రహానికి ఆలయ అర్చకులు తెల్లవారుజామున సుప్రభాత సేవ మరియు పంచామృత అభిషేకం విశేష పూజలతోపాటు హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారి విగ్రహానికి రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఆలదపల్లి మరియు కళా రాజనపల్లి గ్రామాల నుండి మహిళలు ప్రతి ఇంటి నుంచి స్వామివారికి హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా హారతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు బెంగుళూరులో ఉపాధి కోసం వెళ్ళిన యువకులు మరియు ఉక్కడ ఆంజనేయస్వామి యువకులచే అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను యువకులు ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు.

## విస్తరిస్తున్న స్క్రబ్ టైపస్ వ్యాధి...

### గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు..

ధర్మవరం రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త

స్క్రబ్ టైపస్‌వ్యాధి రికెట్సియా అనేబ్యాక్టీరియాద్వారా మండల వ్యాప్తంగా విస్తరిస్తోందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్ మండలంలోని పలు గ్రామాలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ వ్యాధి సోకకుండా దర్శనముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిపై నివారణచర్యలు ఈ విధంగా తీసుకోవాలని ప్రజలకు వివరించారు. ఈబ్యాక్టీరియా మైట్స్‌అనగా పిడుదులు, చిడుములు వంటి వాటిలోఉండునని రికెట్సియా బ్యాక్టీరియా ఉన్న మైట్స్ మనిషిని కుట్టినప్పుడు కుట్టిన పది రోజుల్లో ఈ వ్యాధి సోపుతుందని. ఈ వ్యాధి మనిషి నుంచి మరొక మనిషికి వ్యాపించదని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ వ్యాధి వచ్చినప్పుడు తీవ్రమైన తలనొప్పి ,జ్వరము, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శరీరంపై దద్దుర్లు, మైట్స్ కుట్టిన చోట నొక్కబడినట్లు ఎర్రటి పుండు ఏర్పడి నల్లటి పెచ్చులతో కూడి ఉండునని తెలిపారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష చేయడం ద్వారా గుర్తించ వచ్చునని తెలియజేశారు. ఈ వ్యాధికి సంబంధించి అన్ని ప్రభుత్వ హాస్పిటల్ నందు ఉచితచికిత్స లభించునని తెలిపారు. అలాగే చుంచుఎలుకలు సంచరించే ప్రాంతములను మూసివేయాలని, అలాగే పొలాల్లో గడ్డి కోయు వారు చేతులకు మరియు కాళ్ళకి రబ్బర్ చెప్పులు, గ్లౌజెస్ ధరించడం ద్వారా మైట్స్ కాటు నుంచి రక్షణ పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దిలీప్‌కుమార్‌తోపాటు వైద్య సిబ్బంది రోగులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుంతపల్లి సూరి

కనగానపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త



గుంతపల్లి సూరి.

శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా మండలంలోని గ్రామానికి చెందిన సూరి ఎన్నికయ్యారు. ఈయన మండల వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ లో చురుకైన నాయకుడిగా పనిచేశారు. ఈయనకు గుర్తింపు గాను జిల్లా కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గుంతపల్లి సూరి మాట్లాడుతూ జిల్లాకమిటీలో నాకుఅవకాశం కల్పించినటువంటి మాజీముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డి, శ్రీసత్యసాయిజిల్లా వైయస్ఆర్సీపీఅధ్యక్షులు ఉషశ్రీ, వైయస్సార్‌పార్టీ రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి..

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త.



ఎంఈవోలు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర పట్టణంలో సోమవారం 8వ తేదీ ఇండియన్ అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక కి పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి జూనియర్ కాలేజ్ ఆవరణ వరకు ఘన స్వాగతం పలుకుతూ బహిరంగ ర్యాలీ అనంతరం సన్మాన సభను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ఎంఈఓ లకు, ఇంటర్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లకు కోరడం జరిగింది, అందులో భాగంగా మడకశిర మండలం, పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కళాశాల, ప్రైవేటు పాఠశాల కళాశాల ప్రిన్సిపల్స్, ఎంఈఓ, మున్సిపల్, పోలీస్ శాఖ,క్రికెట్ అసోసియేషన్,వాలీబాల్, ఫుట్బాల్ అసోసియేషన్ వారిచే సమావేశం ఏర్పాటు చేసి మడకశిర ప్రాంతవాసి అయిన దీపిక ను ఘనంగా సన్మానించి భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మడకశిరకు పేరు తెచ్చిన దీపిక కి బహిరంగ ర్యాలీ సన్మాన సభకు ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ, ఆర్‌డిటి సంస్థ వారు,ఇతర ప్రముఖులు హాజరు కావడం జరుగుతుందన్నారు. కావున భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహనరసింహ.కన్వీనర్లు కౌన్సిలర్లు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, ఎంఈఓ లు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుండుమలలో కృష్ణ జలాలకు జలహారతి

మడకశిర డిసెంబర్ 06 ప్రభాతవార్త:



కృష్ణ జలాలకు హరతి ఇస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గుండుమల గ్రామం వద్ద కృష్ణ జలాలకు శనివారం రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్పల ఆధ్వర్యంలో జలహారతి కార్యక్రమం ను నిర్వహించారు. మడకశిర నియోజకవర్గ అమరాపురం చెరువుకు సృజల స్రవంతి పథకంలో భాగంగా కృష్ణ జలాలు కాలువ ద్వారా విడుదల చేసిన సందర్భంగా గుండుమల గ్రామం దగ్గర హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణ జలాలకు జలహారతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కరువు సీమకు కృష్ణ జలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా మడకశిర ప్రాంతానికి కృష్ణ జలాలు తీసుకొని రావడానికి అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ధన్యవాదాలను తెలియజేశారు.

## అవగాహనతోనే గ్రామాభివృద్ధి సాధ్యం...!

### అరురోజులుగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల కార్యక్రమాలు...!

ధర్మవరం,డిసెంబర్6,ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

ధర్మవరం మండలం పోతుకుంట గ్రామంలో అవగాహన ర్యాలీతో చైతన్యం నింపిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు" గ్రామంలో ప్రజలకు అవగాహనతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని పోతుకుంట సర్పంచ్ ఏ.నాగవేణి అన్నారు. పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం (01122025 నుండి 07122025) ఆరోరోజు శనివారం గ్రామఅభ్యున్నతికి అంకితమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా. డి. మల్లికార్జున మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు మార్గనిర్దేశంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతిఇంటిని సందర్శించి శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, దోమల పెంపకాన్ని నివారించే చర్యలు వంటి ముఖ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎ. మహేష్ (శిదీవీ) మరియు ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు వాలంటీర్లకు సామాజిక సేవ ప్రాధాన్యం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ప్రజలకు చేరవేయాల్సిన సమాచారం వంటి విషయాలను వివరించి, ఈ పథకాల ప్రయోజనాలు ఇంటింటికి చేరేలా వాలంటీర్లు ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బీజేపీ నాయకులు హరీష్, సర్పంచ్ ఎ. నాగవేణి, ఎ. రాజశేఖర్ వాలంటీర్ల సేవా పనితీరును ప్రశంసించి, గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

సోమందేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

మండల కేంద్రంలోని షిరిడి నగర్ లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా సమితి నాయకులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ చేనేతకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టణంలో కొత్తపేట రామ్‌నగర్‌లో నీలూరి కృష్ణమూర్తి అనే చేనేత కార్మికుడు ఇతనికి ముగ్గురు కూతుర్లు వారి వివాహాలు చేయడం కోసం మరియు చేనేత ముడి సరుకుల కోసం అప్పులు చేయడం జరిగింది. చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక నేసిన చీరలకు గిట్టుబాటు లేక గత్యంతరం లేని పరిస్థితులలో కృష్ణమూర్తి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వారి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వారికి పది లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరి ఏ ఇతర చేనేత కార్మికులు బలవన్ మరణాలకు పాల్పడకుండా చేనేత మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ గారు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని మిగతా చేనేత కార్మికులకు భరోసా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి ఈకూటమిప్రభుత్వాన్ని కోరుచున్నది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి నాయకులు బెస్త కిష్టప్ప, ఈడిగ నాగరాజు, దేవాంగం వెంకటేశులు, కురబ శ్రీనివాసులు, శంకర పురుషోత్తం మరియు కే కంచిరెడ్డి పాల్గొన్నారు.

## అగళిలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

అగళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాలో ఉన్న వాలీబాల్ క్రీడాకారులు అగళి మండలంలో నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పేర్లు నమోదు చేయించుకోవాలని వాలీబాల్ క్రీడాకారులు కరియన్న, వెంకటేష్, యశ్వంత్, హరీష్ తదితరులు తెలిపారు. ఈ జిల్లా స్థాయి మెగా టోర్నమెంట్‌ను డిసెంబర్ 13, 14 తేదీలలో నిర్వహిస్తామన్నారు. వాలీబాల్ పోటీలలో విజేతలైన జట్టుకు మొదటి బహుమతిగా 33,333, రెండవ బహుమతి 22,222, మూడవ బహుమతి 11,111, నాల్గవ బహుమతి 5,555. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేవారు ఒకే మండలానికి చెందిన వారు అయి ఉండాలని వారు తెలిపారు. ఆధార్‌కార్డు ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా వెంట తీసుకుని రావాలని తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. డిసెంబర్ 5వ తేదిలోగా జట్టును నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9440366050 కరియన్న అనే నెంబర్‌కు, 8688559036 యశ్వంత్‌కు, 7799664868 మంజు అనే వారితో సంప్రదించాలన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### -వర్ధంతి వేడుకల్లో రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు

గుంతకల్లు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం పలు రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కేవెల్ స్వామిదాస్ మాదిగ, బిజెపి నాయకులు వడ్డే రమేష్, పలు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ భారతరత్నగా కీర్తింపబడుతున్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అనగారిన వర్గాల హక్కులతో పాటు, దేశంలోని ప్రజలకు స్వేచ్ఛా సమానత్వం కల్పించారన్నారు. మహిళల కోసం ప్రత్యేకమైన చట్టాలను రూపొందించి రిజర్వేషన్ల కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, తలారి మస్తానప్ప, చికెన్ జగన్, గుజరి మహమ్మద్‌ఖాజా, వైసిపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, మండల కన్వీనర్ రాము, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, ఎస్‌సి సెల్ నాయకులు భావన్న, వీరేష్, సిపిఐ నాయకులు వీరభద్రస్వామి, గోపీనాథ్, రాము రాయల్, రామాంజనేయులుయాదవ్, ఎస్ఎండి గౌస్, బిజెపి నాయకులు వడ్డే రమేష్, విజయలక్ష్మి, ఎంఆర్‌పిఎస్ నాయకులు జిన్నే మస్తాన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు వైసిపి నేతల ఘననివాళి

గోరంట్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న వైసిపి నేతలు

మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ విభాగం నాయకులు ఓబుల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, గణేష్, సురేష్, లక్ష్మయ్య, సాయి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

గుత్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన కృషి, సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి, వైఎస్ఆర్, బిజెపి, కెవిపిఎస్, సిపిఐ, రాష్ట్ర పెన్షనర్ల సంఘం, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

బుక్కపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 60వ వర్ధంతి సందర్భంగా శనివారం బుక్కపట్నంలోని పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ, ప్రజలు కోరిన పాలనను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళలు రాజకీయంగాను, సామాజికంగా గాను పురుషులతో సమానంగా రాణిస్తున్నారు అంటే కేవలం అంబేద్కర్ కృషివల్లే అన్నారు. అఖండ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మాజీ ఎంపీపీ బాలు, బులగుండ్ల శ్రీనివాసులు, గొర్ల క్రిష్టా, కేసాని ఆదినారాయణ, కరణం శ్రీరాములు, మాజీ డీలర్ జయరాం, చంద్ర మాణిక్యం, యువ నాయకుడు మంజు, జనార్ధన్, క్యాంటీన్ రవి, శేఖర, శివ, దుపంపల్లి కేశవ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన వెళుతున్న భక్తులకు బియ్యం బస్తాలు, నగదు వితరణ

చిలమత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



లక్ష్మినారాయణయాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చిలమత్తూరు మండలం నుండి తిరుమల తిరుపతి దేవస్థానంకు కాలినడకన వెళుతున్న భక్తులకు కొత్తసాములపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ యాదవ్ 25 కిలోల బియ్యం ప్యాకెట్లు, 12, దారి ఖర్చుకు నగదు అందచేసి తన ఉదార తను చాటుకున్నారు. కాలినడకన వెళుతున్న భక్తులకు తనవంతు సాయంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సుల మేరకు భక్తులు దారిలో భోజన ఏర్పాట్ల కోసం బియ్యం ప్యాకెట్లతో పాటు దారి ఖర్చులకు నగదు అందచేశారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణయాదవ్‌ను వారు సన్మానించి ప్రశంసించారు.

# డిప్యూటీ ఎంపీడీవో గా గౌస్ సాహెబ్

వజ్రకరూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త



డిప్యూటీ ఎంపీడీవో గౌస్ సాహెబ్

వజ్రకరూరు మండల గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవోగా గౌస్ సాహెబ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఉరవకొండ గ్రేడ్ 1 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ, పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవోగా వజ్రకరూరుకు వచ్చారు. సచివాల సిబ్బంది సక్రమంగా ప్రజలకు సేవలు అందించేలా కృషి చేస్తానన్నారు. విధులకు సిబ్బంది ఇష్టారాజ్యంగా హాజరవుతే సహించేది లేదన్నారు.

## మృతుని కుమార్తెలకు ఆర్థిక సాయం అందించిన పాత్రికేయులు



ఆర్థిక సహాయం అందిస్తున్న పాత్రికేయులు

పరిగి డిసెంబర్ 6 (ప్రభాతవార్త):

మండలకేంద్రంలో నివసిస్తున్న బజంత్రి గోపాల్(45) శనివారం తెల్లవారుజామున గుండె పోటు తో మరణించాడు. అయితే 8 ఏళ్ల క్రితం ఆయన భార్య కూడా ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. అప్పటి నుంచి తమకున్న ఇద్దరు కుమార్తెలకు తల్లి దూరం కావడంతో అన్నీ తానై ఆలనా పాలనా చూస్తున్న గోపాల్ అకస్మాత్తుగా చనిపోవడంతో పిల్లలు దిక్కులేని వారయ్యారు. సమాచారం తెలుసుకున్న మండల పాత్రికేయ మిత్ర బృందం వారి ఇంటికి వెళ్లి వారికి తమ వంతు ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా భవిష్యత్తు లో ఏ అవసరం వచ్చినా మేము తోడుగా ఉంటామని మృతుని కుమార్తెలకు భరోసా ఇచ్చారు.

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన స్పెషల్ స్క్వాడ్

గుమ్మఘట్ట డిసెంబర్ 06 ప్రభాతవార్త



ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న అధికారులు

మండలం పరిధిలోని కలుగోడు గ్రామం లోని శనివారం కీర్తన ఆగ్రో ఏజన్సీస్ ఎరువుల దుకాణాన్ని స్పెషల్ స్క్వాడ్ ఉరవకొండ ఏడిఏ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు గాని విత్తనాలు గాని విక్రయాలు చేపట్టకూడదని. అదేవిధంగా రైతులకు లింకు లేకుండా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా నిల్వ ఉంచిన 295 బస్తాల10 26 26 గల ఎరువు విక్రయాలు చేయకుండా నిలిపివేయడం జరిగింది వీటి విలువ సుమారు ఐదులక్షల ఎనిమిది వేలు సంబంధిత కంపెనీ అనుమతి పత్రం తీసుకొని తిరిగి మరల విక్రయాలు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు చెన్నేకొత్తపల్లి అందరివాడు ఉత్సవ సొసైటీ ఆద్వర్యంలో శనివారం చెన్నేకొత్తపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శ్రీధర్ అలాగే తహసీల్దార్ ఏ.సురేష్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ వర్ధంతి వేడుకలను పురస్కించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సి.ఐ వి.శ్రీధర్ అలాగే తహసీల్దార్ ఏ.సురేష్ కుమార్ అలాగే అందరివాడు ఉత్సవ సొసైటీ వారితో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరూ పాటిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

చిలమత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరుగనున్న సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో అఖిలభారత మహాసభల కోసం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్మికులు, ప్రజా సంఘాలు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలిసి మండల కేంద్రంలోని హోటళ్లు, దుకాణాలు, కార్యాలయాలను సందర్శిస్తూ మహాసభల నిధి కోసం దాదాపు 22,220 వేల రూపాయల విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని మహాసభల ఏర్పాట్లకు రాష్ట్ర కేంద్రానికి పంపనున్నట్లు సిఐటియు నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ మహాసభలకు మండల వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కుటుంబాలతో సహా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు నూతన లేబర్ కోడ్లను అమలు వెంటనే ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో 13 గంటల వరకు పని గంటల పెంపుతో కార్మికులు తీవ్ర పని ఒత్తిడి, అనారోగ్యాలకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని, రాబోయే 3 సంవత్సరాలు కార్మిక పోరాటాలు, కార్మికుల హక్కులపై చేస్తున్న దాడిపై పోరాటాలకు ఈ మహాసభ వేదిక కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రామచంద్ర, వెంకటేష్, అంగన్‌వాడి ప్రాజెక్టు డివిజన్ ప్రధాన కార్యదర్శి శోభారాణి, మండల నాయకులు రాంతులసి, ఈశ్వరమ్మ, పద్మావతి, లక్ష్మీనరసమ్మ, తులసి, అలివేలమ్మ, అశ్వత్థమ్మ, ఆశ కార్మిక సంఘం నాయకులు, లక్ష్మీ, వరలక్ష్మి, అరుణ, రాహమాత్‌బి, అలివేలమ్మ, గాయిత్రి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహ, నారాయణప్ప, రాధమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అనాథాశ్రమంలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మాలమహానాడు నేత దాసరి తిమ్మరాజుకు నివాళి



ఆశ్రమంలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని రాజమ్మ మొట్టమోదటి చిన్న పిల్లల అనాథాశ్రమంలోని పిల్లలకు వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన దివంగత మాలమహానాడు నేత దాసరి తిమ్మరాజు కుటుంబం శనివారం పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, దాసరి తిమ్మరాజు మోదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, బీజేపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూడ్ కేశవనాయక్, దాసరి తిమ్మరాజు సతీమణి వరలక్ష్మి, కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, తుకారం, నరసింహులు, రాజేశ్వరి, అరుణ, కేదార్‌నాథ్, బద్రీనాథ్, అన్విత తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ వి గ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమంలో టీడీపీ నాయకులు కెంచక్క గారి ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు టైలర్ లాలుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను సన్మానించిన బిజెపి నాయకులు

మడకశిర డిసెంబర్ 06 ప్రభాత వార్త:



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

మడకశిరకు నూతన తహశిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్ చక్రవర్తి ని స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి శాలువాలు కప్పి సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. ఎల్ లింగప్ప, తిప్పేస్వామి, తిప్పేస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదుచేయాలి

ధర్మవరంటౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త



ధర్మవరం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సీఐతో మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ డిప్యూటీకమిషనర్ నాగమద్దయ్య

బెల్టు షాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. శనివారం దర్మవరం ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేపట్టారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్నాటక మద్యం కానీ నాటు సారా కానీ బెల్టుషాపులు కానీ అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎక్సైజ్ ఏపీసురక్ష యాప్ ద్వారా ప్రతిషాపులో స్కాన్ చేసి అమ్మకాలు జరిగే విధంగా చూడాలన్నారు. బెల్టుషాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, సానిక సీఐ చంద్రమణి, ఎస్ఐలు నాగరాజు,చాంద్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## దండోరా, జై భీమ్ యువజన సంఘం, డీజీహెచ్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

- విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాదిగ దండోరా నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం మాదిగ దండోరా, జై భీమ్ యువజన సంఘం, దళిత, గిరిజన హక్కుల సాధన సమితి (డీజీహెచ్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వేరు వేరుగా ఘనంగా జరిగింది. ఆయా సంఘాల నాయకులు స్థానిక క్లాక్‌టవర్ కూడలిలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా నాయకులు యం.రాజు, యం.పెద్దన్న, కౌకుంట్ల రవి, యం.రామాంజినేయులు, మీనుగ రమేష్‌బాబు, మీనుగ రవి, రాంపురం చెన్నప్ప, కౌకుంట్ల సురేష్, జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు లేపాక్షి, గౌరవాధ్యక్షులు తమ్మన్న ప్రతినిధులు రాజేష్, సోమశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, నాయకులు చీకలగుర్కి మారెన్న, వెలిగొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హనకనహాళ్‌లో కనకదాసు జయంతికి తరలిరండి

కనేకల్లు డిసెంబర్ 06 ప్రభాతవార్త

నేడు ఆదివారం హనకనహాలు గ్రామంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు హనకనహాల్ కురువ సంఘం సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ .కురుబ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కేవలం కురుబ సంఘం వారు గ్రామంలో ప్రతి కురుబ ఇళ్లకు వెళ్లి చందాలు పోగుచేసుకుని 116 కళాశాలతో శ్రీ కనకదాసు జయంతి మహోత్సవము భారీగా జరుపుటకు సన్నాహాలు ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా కురబ సంఘం ముఖ్య అతిథులుగా విష్ చేస్తున్నట్టు తెలిపారు. కావున ఈ కార్యక్రమునకు పార్టీలకు అతీతంగా కురుబ సంఘం వారు చేస్తున్న కనకదాస్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. మండలంలోని కురుబ కులస్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కురువ కులస్తులకు ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాసుని దర్శించుకుని విజయవంతము చేయాలని పిలుపునిచ్చారు.

# అవకాశాలను అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా రాణించండి..!

- అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో ఆర్డీటీ ఆర్డీ కృష్ణవేణి - ప్రభుత్వం కల్పించిన ఏడు సదుపాయాలను వినియోగించుకోవాలని పిలుపు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ కృష్ణవేణి

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త



హాజరైన విభిన్న ప్రతిభావంతులు

సకలాంగుల కంటే దివ్యాంగుల్లో ప్రత్యేకమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని అవకాశాలను అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా రాణించాలని ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ కృష్ణవేణి పిలుపునిచ్చారు. కరిబసవేశ్వర విభిన్న ప్రతిభావంతుల మండల సమైఖ్య ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డు కార్యాలయంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం సమైఖ్య అధ్యక్షులు నింబగల్లు యం.రాము ఆధ్వర్యంలో జరుగగా ఆర్డీతోపాటు ఏటీఎల్ నల్లపరెడ్డి, ఎస్టీఎల్ ఇంద్ర ప్రసన్న, ఆర్గనైజర్ శ్రీరాములు, డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీ కృష్ణవేణి మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 7 వరాలను ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్థానిక సంస్థల్లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధి ఎక్స్ అఫీషియోగా నామినేట్, ఆర్థిక సబ్సిడీ పునరుద్ధరణ, క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్లలో ఇళ్లు, వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కాలేజీ, అమరావతిలో దివ్యాంగ భవన్ ప్రకటించారన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు విభిన్న ప్రతిభావంతులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమైఖ్య అధ్యక్షులు యం.రాము, ఉపాధ్యక్షులు బి.అంజినప్ప, కార్యదర్శి ఫకృద్దీన్, సహాయ కార్యదర్శి సరస్వతి, కోశాధికారి బి.రామన్న, కార్యనిర్వాహక సభ్యులు రమాదేవి, మారుతమ్మ, ప్రభావతి, నాగరత్న, చంద్రహాస్‌రెడ్డి, తొలిశమ్మ, బసప్ప, బి.రాము, అశోక్, ఆమిద్యాల ఆనంద్‌కుమార్, సలహాదారులు రవి, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

అమరాపురం డిసెంబరు 6 ప్రభాతవార్త



అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్మృతి వనంలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ 69 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు వచ్చిన మహానీయుడని మండల దళిత నాయకులు పేర్కొన్నారు. కుల, మత, వర్గ, వైశాల్యాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.అని ప్రతి దళితుడి పుస్తకంలో ఆయన అక్షరం. భరత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలన దక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భరత కీర్తి పథకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్. ప్రపంచ రాజ్యాంగ చరిత్రలు అన్నింటిని ఆవలోకించి భారతదేశానికి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ , మహా విద్య వేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల స్మృతి వనం అధ్యక్షుడు వైకాపా జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణ మాదిగ, నియోజకవర్గ టిడిపి మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, సమాజ సేవకుడు ఉదకూరు శివకుమార్, ఎస్సీ సెల్ టిడిపితాలూకా ఉపాధ్యక్షుడు బిటి చెన్నప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజ్, జెకె నరసింహమూర్తి, ఆటో తిప్పయ్య, మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, మాజీ సర్పంచ్ శకునప్ప, మాజీ డీలర్ రామచంద్రప్ప, సురేష్, నిద్ర గట్టమంజు ,సిద్దేష్, నవీన్ కుమార్ చంద్ర మరియు అంబేద్కర్ యువకులు దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మ తేజ



రథోత్సవం కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి కార్తిక రథోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం యువనేత ధర్మ తేజకు మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని రథోత్సవం కు గజమాల సమర్పించిన అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మండల నాయకులు బ్రహ్మసముద్రం తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

వజ్రకరూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసిల్దార్ నరేష్ కుమార్

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తహసిల్దార్ నరేష్ కుమార్ తెలిపారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తహసిల్దార్, సామాజిక కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ...నాడు కొందరి కే పరిమితమైన విద్య, వైద్యం, రాజకీయ,ఉద్యోగ, రంగాల్లో ఆయన రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు తో నేడు సామాన్యులు సైతం లబ్ధి పొందుతున్నారన్నారు. ఫైన ఎన్నో అవమానాలను భరించి భవిష్యత్తు తరాలకు ఆ ఇబ్బందులు లేకుండా సమానత్వాన్ని అందించిన కొనియాడారు. ప్రపంచ మేధావిగా పేరు తెచ్చుకున్నాడన్నారు. ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి
- ముఖ్య అతిథులుగా సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు, డాక్టర్ చౌదరి



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానిక క్లాక్‌టవర్ కూడలిలోగల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి చేరుకొని ముఖ్య అతిథులుగా హాజరైన యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరిలచే రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత భారత పౌరులుగా ప్రతి ఒక్కరికై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక నాయకులు మధుప్రసాద్, జయప్రకాష్, రాజశేఖర్, రాము, కుమారస్వామి, చిన్న యన్నప్ప, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు కృషి

ధర్మవరంటౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళర్పిస్తున్న టీడీపీ ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు, నాయకులు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయాల అమలుకు కృషి చేస్తామని టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కేశగాళ్లశ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ మహా మనిషి అంబేద్కర్ అని, దేశంకోసం ఆయన చేసిన మేలు, దేశం కోసం ఆయనెంతో పాటుపడ్డారన్నారు. భారత దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతి పరిస్థితులు అన్నీ కూడా ఆగమ్యగోచరంగా ఉన్నాయని, అయితే ఆయన రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత పరిస్థితులన్నీ కూడా చక్క బడుతు వచ్చాయన్నారు. బడుగు బలహీనవర్గాలకు ఆర్థిక అసమానతలు తొలగి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొండిశీన, ఆదినారాయణ, నరసింహ, నవీన్, ఇజ్రాయిల్, శివ, ఖిమల్లికార్జున, నారాయణ, రమణ, వెంకటేశ్ పాల్గొన్నారు.అదేవిధంగా వైసీపీ ఎస్టీసెల్ రాష్ట్ర సంయుక్తకార్యదర్శి దేవరకొండరమేశ్,ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి చౌడప్ప, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గరుడంపల్లి నారాయణస్వామి తదితరులు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి..



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మా త బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వా మి, తెదేపా నాయకులతో కలిసి మడకశిర పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహోన్నతుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమసమాజ అభ్యున్నతికి పాటుపడ్డాడని ఆయన చేసిన త్యాగాలు వలన ఈరోజు బడుగు బలహీన వర్గాలు సమాజానికి దీటుగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు మొట్టమొదటిది న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ. కౌన్సిలర్ లు సుభద్ర నాగేంద్ర. ఉమాశంకర్.విక్రమ్. మేఘన రమేష్.దాసప్ప. నాయకులు ఓబులేసు. మాధవరాజు. తెలుగు యువత నాయకుడు అశ్వత్త నారాయణ.పట్టణ కో ఆర్డినేటర్ రవికుమార్.నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కనగానపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు స్వేచ్ఛాయుత స్వాతంత్రం కల్పించారని ఆయన సేవలు అమోఘమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఎస్సీసెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుంతపల్లి సూరి, ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గ ఇన్చార్జి సాకే నరసింహులు, మండల సీనియర్ నాయకులు కొండపల్లి రాము, తగరకుంట అంకన్న, బద్దలాపురం మహేంద్ర. కోనాపురం నరసింహులు, పెద్దన్న, కొండపల్లి సూరి, కనగానపల్లి రవి, బద్దలాపురం తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



- భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర శుద్ధ విదియ శనివారం స్వామివారికి అర్చకులు సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారుజాము నుండి స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకోగా వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## అంబేద్కర్ బాలికల గురుకులానికి పీయంశ్రీ కింద రూ.34.60 లక్షలు మంజూరు

- వివరాలు వెల్లడించిన ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన

ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులానికి కేంద్ర ప్రభుత్వ పీయంశ్రీ ఫేజ్-7 కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తొలి విడతలో 34,60,000 రూపాయలు మంజూరు అయ్యాయని గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞాన ప్రసూన తెలిపారు. శనివారం ప్రిన్సిపాల్ విలేఖరులకు వివరాలు వెల్లడించారు. మంజూరు అయిన నిధులతో కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణానికి 23,10,000 రూపాయలు, ఫర్నీచర్‌కు 1,00,000 రూపాయలు, సోలార్ ప్యానల్‌కు 5,00,000 రూపాయలు, ప్లే ఫీల్డ్స్ కోసం 5,00,000 రూపాయలు, అగ్నిప్రమాదాల నివారణ పరికరాలకోసం 50,000 రూపాయలు వినియోగించడం జరుగుతుందని వివరించారు.

## రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

ఉరవకొండ, డిసెంబరు 6 ప్రభాతవార్త



రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనకాయలను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప తదితరులు

రబీ పంట కాలంలో సాగు చేసుకోవడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వేరుశెనగ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప సూచించారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో శనివారం రైతు సేవా కేంద్రంవద్ద రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనకాయల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోదపాటి గోవిందప్ప మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి రైతులకు విత్తనకాయులు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. విత్తనకాయలు కావలసినవారు రైతు సేవా కేంద్రానికి వచ్చి వేలిముద్రలు వేసి డబ్బులు చెల్లించి తీసుకెళ్లాలని కోరారు. విత్తనం క్వింటాల్ పూర్తి ధర 9,200 రూపాయలు కాగా 40శాతం రాయితీ 3,680 రూపాయలు పోను రైతు 5,520 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది యోగానంద, టీడీపీ నాయకులు వంకలపాటి మోహన్, నాగరాజు, రామకోటి, అంజినప్ప, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయి కాంస్యవిగ్రహ ప్రతిష్ట

ధర్మవరం చారిత్రాత్మకం కానుంది

విగ్రహ ప్రతిష్టకు హాజరు కానున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిమోహన్ యాదవ్

ఈనెల 11న 2087 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లపంపిణీ

ధర్మవరంటౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త



బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి కాంస్య విగ్రహప్రతిష్ట ఈనెల 11న ధర్మవరం చారిత్రాత్మకం కానుందని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాజ్పేయి సేవలు, సమగ్ర భారత నిర్మాణానికి చేసిన కృషి దేశ రాజకీయాలకు అందించిన విలువలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ మహోన్నత నేతకు ధర్మవరంలో కాంస్య విగ్రహ ప్రతిష్ట జరగడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్,సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో 2087 మంది పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీచేయడం జరుగుతుందని ఆయన ప్రకటనలో తెలియజేశారు.వాజ్ పేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు.

## డిప్యూటీ ఎంపీ డి ఓ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రం లో నీమండల పరిషత్ కార్యాలయం నందు డిప్యూటీ ఎంపీ డి ఓ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతిని జరుపుకున్నారు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గూర్చి తెలియ చేశారు ఈ కార్య క్రమంలో డిప్యూటీ ఎంపీ డి ఓ చంద్ర శేఖర్ ఏ ఓ రవి.కంప్యూటర్ ఆపరేటర్ సుధాకర్ రాజు.కొనపురం సర్పంచ్ భర్త మల్లికార్జున కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

